కర్ణాటక | సోమవారం | అక్టోబర్ | 20 | 2014 సాక్షి

# చిన్నారుల్లో ఆత్మస్థైర్యం నింపాలి

సాక్షి,బెంగళూరు: సెరెబ్రల్ పాల్సీ వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు సాంత్వన చేకూర్చడానికి వారిలో ఆత్మ స్థైర్యం నింపాలని ప్రముఖ న్యూరాలజిస్ట్, ప్రజ్మాన్యూరాలజిస్టిక్ రిహాబిలేషన్ సెంటర్ డైరెక్టర్ సురేష్ రావ్ బాధిత పిల్లల తల్లిదండ్రులకు సూచించారు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సురేష్‌రావ్

జాతీయ సెరెబ్రల్ పాల్సీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో ఆదివారం జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. సెరెబ్రల్ పాల్సీ బాధితులకు శస్త్రచికిత్సతో పాటు కొంత ఫిజియోథెరపీను మాత్రం వైద్యులు అందించగలుగుతారన్నారు. అయితే బాధితుల తల్లిదండ్రులు, పిల్లలకు నిత్యం తోడుగా ఉంటూ వారిలో ఆత్మస్థైర్యం నింపాల్సి ఉంటుందన్నారు. ఇందుకు వారికి ఎంతో ఓర్పు అవసరమన్నారు. ఇక సెరెబ్రల్ పాల్సీను ఎంత త్వరగా గుర్తిస్తే అంత ప్రయోజనం ఉంటుందన్నారు. పిల్లల ప్రవర్తనలో ఏ మాత్రం తేడా గమనించినా వెంటనే వైద్యుడి వద్దకు తీసుకువెళ్లడం మంచిదని సురేష్‌రావ్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పలువురు సెరిబ్రెల్ పాల్సీ బాధిత చిన్నారులు తల్లిదండ్రులు సహాయంతో తమ అనుభవాలను వివరించారు.